# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

ఆదివారం, 29 అక్టోబర్ 2023




## జనసేనలోకి కాశగూడెం యువత

శతఘ్ని న్యూస్: తెలంగాణ, ధర్మసాగర్, మండలంలోని కాశగూడెం గ్రామ యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి నియోజకవర్గ కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేనపార్టీ యువతకు రాజకీయంలో పెద్దపీట వేస్తుందన్నారు. భారాస, కాంగ్రెస్ పార్టీలు నియోజకవర్గంలో యువతను రాజకీయంగా అణిచివేస్తున్నారని తెలిపారు. రాజకీయాల్లో యువతను చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ యువత జనసేనపార్టీ వెంట ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులు అసమర్ధత వల్ల నియోజకవర్గంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో యువతను ఏకం చేసి జనసేన సత్తా చాటుతామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ కాశీం, సయ్యద్ చోట కాశీం, షేక్ కరీమ్, జాఫర్, సయ్యదద్ సర్దార్, అబ్బాస్, సలీమ్, ఉస్మాన్, షేక్ ఉస్సన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తుంది: మాయ రమేష్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, మంథని పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయ రమేష్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తుందని, మేడిగడ్డలోని కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం అని తెలియజేశారు. జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా పూర్తిగా విఫలమైందని, మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం ద్వారా లక్షల కోట్ల ప్రజాధనం వృధాగా నీళ్లలో పోసిన పన్నీరు అయిపోయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ కుటుంబం సంపాదించిన ఆస్తులను జాతీయం చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ కుటుంబాన్ని, కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను జైలుకు పంపాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగాం పవన్, శేష జ్వాల రాజేష్, మెరుగు సునీల్, అనుమల వినయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో జనంకోసం జనసేన

శతఘ్ని న్యూస్: తెలంగాణ, కొత్తగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేముల కార్తీక్ ఆధ్వర్యంలో జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా శనివారం పాల్వంచ మండలం, ఉల్వనూర్ లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలో ప్రజలను కలిసి వల్ల సమస్యలను అడిగి తెలుసుకున్న కొత్తగూడెం నియోజకవర్గం జనసేన ఇంచార్జి వేముల కార్తిక్, ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం జనరల్ సెక్రటరీ దేవా గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ, ప్రసాద్, పాల్వంచ రురల్ కమిటీ సభ్యులు అమీర్ తదితరులు పాల్గొన్నారు.









శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 29 అక్టోబర్ 2023
తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం





